సమావేశంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

న్యూ శాయంపేట, ఏప్రిల్ 21 : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. 31వ డివిజన్ న్యూ శాయంపేటలోని పద్మశాలి భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నియోజక వర్గంలో పార్టీ బలంగా ఉందన్నారు. కొంతమంది నాయకులు అధికారం కోసం పార్టీ మారారని, కార్యకర్తలు పార్టీ వెంటనే ఉన్నారన్నారు. పార్టీకి అభ్యర్థి గెలుపుకోసం కార్యకర్తలు సైనికులా పని చేయాలని సూచించారు. పార్టీకి కష్ట కాలంలో అండగా ఉండే వారిని కాపాడుకుంటామన్నారు. డివిజన్లలో కార్యకర్తలు స్వచ్ఛందంగా సమావేశంలో నిర్వహించుకోవడం అభినందనీయమని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోడం సంపత్, జానకి రాములు, డాక్టర్ సదానందం, వెంకటేష్, గండ్రకోట రాకేశ్ యాదవ్, వెంకటేశ్వర్లు, ఫాతిమా చారి, ఉపేందర్, కరుణాకర్, శివ, చిన్నకుమార్, రాజు, రమేశ్, సదానందం, ప్రభాకర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



సోడాషపల్లిలో ఎమ్మెల్యే పల్లాను కలిసిన కడియం యువసేన సభ్యులు

ఎమ్మెల్యే పల్లాతో బీఆర్ఎస్‌లోనే కొనసాగుతాం

కడియం యువసేన వేలేరు మండల సభ్యులు

వేలేరు, ఏప్రిల్ 21 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని వేలేరు మండల యువజన నాయకులు, కడియం యువసేన సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం కడియం యువసేన మండల అధ్యక్షుడు సూత్రపు సంపత్ మరికొందరు యువజన నాయకులు సోడాషపల్లిలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలందరం తీవ్రంగా శ్రమించి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని గెలిపిస్తే, బీఆర్ఎస్ పార్టీకి, కార్యకర్తలకు నమ్మకద్రోహం చేశారని అన్నారు. రాజకీయాల్లో ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న కడియంకు వ్యతిరేకంగా పని చేస్తామని తెలిపారు. కడియం శ్రీహరికి దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

'మోసం చేసిన రియల్టర్లపై చర్యలు తీసుకోవాలి'

గీసుగొండ, ఏప్రిల్ 21 : భూమి కొనుగోలు కోసం పెట్టిన డబ్బులు ఇవ్వకపోవడమే కాకుండా పెద్ద మనుషుల తీర్మానాలను సైతం కాదని మొండికేస్తూ తనను చంపుతామని బెదిరిస్తున్న రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ 15వ డివిజన్ ధర్మారానికి చెందిన నాసం సూర్యనారాయణ వాపోయాడు. ఆదివారం మండలంలోని కోనాయిమాకులలో విలేకరులతో మాట్లాడుతూ కోనాయిమాకుల మాజీ సర్పంచ్ డోలె బాబురావు, (చిన్ని), పోతురాజుపల్లికి చెందిన కోట రేణుక రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, 2022లో వారిద్దరూ తన వద్దకు వచ్చి ఊకల్ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 11లో ఒక ఎకరం భూమితో పాటు 2 వేల గజాల భూమిని కొనుగోలు విషయంలో తనతో పెట్టుబడి పెట్టించారని తెలిపారు. దీంతో రూ.36 లక్షలు చెల్లించానని, అగ్రిమెంట్ కూడా తనపేరు పైనే రాయించారని చెప్పాడు. అయితే, కొన్ని రోజుల క్రితం అమ్మకందారును బెదిరించి వారిపేరుపైనే భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. విషయం తెలిసి నిలదీయడంతో తనను చంపుతామని బెదిరిస్తున్నారని వాపోయాడు. పెద్ద మనుషులు పంచాయితీ చేసి డబ్బులు చెల్లించాలని తీర్మానం చేసినా వినడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై త్వరలో సీపీని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for degree College admissions (22 years Experience College). Contact Immediatly Cell: 8121554649
NTW-000

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

కేసు నమోదు

సుబేదారి, ఏప్రిల్ 21 : హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధిలోని పోచమ్మకుంటలో ఫైన్ పంక్షన్‌హాల్ నుంచి శనివారం అర్ధరాత్రి పెళ్లి ఊరేగింపుగా డీజే వాహనాన్ని నడుపుతున్న నందనం గ్రామానికి చెందిన తాడికొండ సాయిపై కేసు నమోదు చేసినట్లు హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీశ్ తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా డీజే వాహనం నడుపవద్దని, అనుమతిలో రాత్రి 10 గంటల వరకు మాత్రమే డీజే నిర్వహించాలని సూచించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

దామెర, ఏప్రిల్ 21 : మండలంలో తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ కాగితాల శంకర్ ఆదివారం తెలిపారు. ల్యాదెళ్ల, సింగరాజుపల్లి గ్రామాల్లో తాగునీటి సరఫరాను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మిషన్‌భగీరథ వాటర్ ఫిల్టర్‌బెడ్ నుంచి రోజూ నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా తాగునీరు సరఫరా కాకపోతే అధికారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లోని బోర్లను కూడా మరమ్మతు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు హింగె శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై దాడులు

ఆత్మకూరు, ఏప్రిల్ 21 : అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మద్యం దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడి చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు. ఆత్మకూరుకు చెందిన ఎండీ అంజద్‌పాషా, బండి సాంబయ్య అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తుండడంతో ఆదివారం పోలీసులు దాడి చేశారు. అంజద్‌పాషా వద్ద రూ.12,930 విలువ గల మద్యం, బండి సాంబయ్య వద్ద రూ.4,380 విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఏ సర్వే చూసినా బీఆర్ఎస్‌దే విజయం

- 50 వేల మెజార్టీతో సుధీర్‌కుమార్ విజయం సాధించడం ఖాయం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఐనవోలులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఐనవోలు, ఏప్రిల్ 21 : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి మారపల్లి సుధీర్‌కుమార్ గెలుస్తున్నట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెల్లడించారు. మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ముందుగా మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన మూడు నెలల్లో రాష్ట్రంలో వచ్చిన మార్పుతో ప్రజలు అనేక ఇబ్బందుల ఎదుర్కొంటున్నారన్నారు. ఒక్కసారి కేసీఆర్‌ను కాదు అనుకున్నందుకు ఈ ఇబ్బందులు వచ్చాయని, ఎలాగైనా పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ వెంటనే ఉండాలని ప్రజానీకం నిర్ణయం తీసుకున్నట్లుగా గుర్తుజేశారు. ఏ సర్వే చూసినా బీఆర్ఎస్‌దే గెలుపు ఖాయమన్నారు. తెలంగాణ ఎదుగుదలను చూసి ఆంధ్రా గురువుకు శిష్యుడైన రేవంత్ రెడ్డి, కేంద్రలో ఉన్న నాయకులు ఓర్వలేకపోయారన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమాలు వస్త లేవు, ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఇస్తామన్న పథకాలకు ఇంకా మొదలే కాలేదని విమర్శించారు. మోదీ దేశానికి ప్రధానమంత్రా.. లేక ఒక గుజరాత్ రాష్ట్రానికే అర్థం కావడం లేదన్నారు. దేశంలో ఏ కొత్త కంపెనీ, ప్రాజెక్టు, ఇంకా ఏదైనా కొత్తది వచ్చిందంటే పట్టుబట్టి గుజరాత్ రాష్ట్రానికి తరలించుకపోతున్నట్లుగా గుర్తుజేశారు.

ఆ నాయకులపై ప్రజలు కోపంగా ఉన్నారు..

ఐనవోలు ప్రజలు ముగ్గురు నాయకులపై కోపంగా ఉన్నారు.. ఇందులో ఒకరు కడియం శ్రీహరి, ఇంకొకరు అరూరి రమేశ్, మరొకరు మార్నేని రవీందర్‌రావుపై ప్రజలు కోపంగా ఉన్నారని, అవకాశమస్తే కసి తీరా ఓడించాలని ప్రజలు చూస్తున్నట్లుగా ఆయన వివరించారు. శ్రీహరి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి పోయే వలస పక్షిలాంటోడు. అరూరి రమేశ్ కన్న తల్లిపాలు తాగి రొమ్మును కుద్దిపోయే మనిషన్నారు. మార్నేని రవీందర్‌రావు అన్నం పెట్టిన పార్టీకే సున్నం పెట్టే నాయకుడని ఆయన ఎద్దేవా చేశారు. మీరు ఇతర పార్టీలకు వెళ్లిపోయారు.. పోతేపొండి.. కానీ, బీఆర్ఎస్ కార్యకర్తలకు ఫోన్లు చేసినా తమ పార్టీలోకి రండి.. అని పిలువడం బంద్ చేయాలి. మీరంటే ప్రజలు, కార్యకర్తలు, నాయకుల్లో నమ్మకం పోయిందన్నారు. అట్లాని తమ పార్టీలకు రావడం లేదని ఏదైనా ఇబ్బంది పెట్టి కేసుల్లో ఇంకా ఏదైనా ఇబ్బందులు పెడితే పోలీసు స్టేషన్ ఎదుట కూర్చోని ధర్నా చేస్తానని హెచ్చరించారు.

నా గెలుపు బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపే : ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్

బీఆర్ఎస్ పార్టీలో తాను ఒక సామాన్య కార్యకర్తనని.. తన సేవలను గుర్తించి కేసీఆర్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారని, అందుకే ఒక కార్యకర్తగా తన గెలుపు బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపేనని ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తాగడానికి, పంటకు నీళ్లు, కరెంటు ఇవ్వకుండా తెలంగాణ ప్రజలను అరిగోస పెడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మన హక్కులు మనకు రావాలంటే కేంద్రంలో కొట్లాడే పార్టీ బీఆర్ఎస్ ఉండాలని, పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్‌లో బీఆర్ఎస్ గెలువబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వాసుదేవరెడ్డి, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, హసన్‌పర్తి మండలాధ్యక్షుడు రజిని, జడ్పీ కోఆప్షన్ ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ మోహన్, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, మండల కో ఆప్షన్ గుంషావలి, మండల ఇన్‌చార్జి గోపాల్ రావు, ఎంపీటీసీ కే రాజు, మాజీ సర్పంచ్‌లు సురేశ్, సదానందం, కే స్వామి, నాయకులు రాజు, రాఘవులు, సతీశ్, అశోక్, కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ రంగంలో యువత ఉపాధి పొందాలి

సాంకేతికతను వినియోగించుకోవాలి ■ మంత్రి కొండా సురేఖ

వరంగల్, ఏప్రిల్ 21 : డిజిటల్ రంగంలో సాంకేతికతను వినియోగించుకొని యువత ఉపాధి పొందాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం ఆమె ఆర్టోక్రాట్ మీడియా వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ పూర్తిగా డిజిటల్ రంగంపై ఆధారపడి నడుస్తోందన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టోక్రాట్ మీడియా వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కొండా సురేఖ

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, ఏప్రిల్ 21: రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, అధైర్యపడాల్సిన పని లేదని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ శనివారం అకస్మాత్తుగా కురిసిన వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిందని వచ్చిన వార్తల విషయంలో రైతులు అధైర్యపడవద్దన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 150 కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయగా 52 కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయన్నారు. 686 మంది రైతుల నుంచి 3653.72 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. అన్ని కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అలాగే, అవసరమయ్యే కేంద్రాలకు మరిన్ని సరఫరా చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. వివరాలను వందశాతం ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని డీఆర్‌డీవో, డీసీవోలను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. రైస్ మిల్లలు వద్ద కూడా ధాన్యం దిగుమతికి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సివిల్ సప్లయ్ అధికారులను సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మిల్లర్లు ధాన్యంలో ఎలాంటి కోతలు పెట్టవద్దని ఆమె స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం క్షేత్ర స్థాయిలో కేంద్రాలను సందర్శించినట్లు పేర్కొన్నారు. ఎక్కడా ధాన్యం తడవలేదని కలెక్టర్ అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు.

నలుగురు నిందితుల అరెస్ట్ చూపిస్తున్న ఏసీపీ దేవేందర్‌రెడ్డి

రెండు కిలోల గంజాయి స్వాధీనం

గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్

సుబేదారి, ఏప్రిల్ 21 : గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను హనుమకొండ పోలీసులు పట్టుకొని, రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆదివారం హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో నిందితుల వివరాలను ఏసీపీ దేవేందర్‌రెడ్డి వెల్లడించారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన జంగం వంశీకృష్ణ, జనగామ జిల్లా చిల్పూరు మండలం వంగాలపల్లి గ్రామానికి చెందిన అరూరి వంశీ, హనుమకొండ పద్మాక్షికాలనీకి చెందిన ఐత శివ, గోదావరిఖని రమేశ్‌నగర్‌కు చెందిన బుగ్గ నవీన్ పద్మాక్షికాలనీ శ్మశానవాటిక పరిసర ప్రాంతంలో గంజాయి సేవిస్తున్నారు. పక్కా సమాచారంతో హనుమకొండ ఎస్సై శ్రీనివాస్, సిబ్బందితో కలిసి వారిని అదుపులోకి తీసుకొని రెండు కిలోల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకున్న ఇన్‌స్పెక్టర్ సతీశ్, ఎస్సైలు శ్రీనివాస్, పరశురాములు, హెడ్ కానిస్టేబుళ్లు రవీందర్‌రెడ్డి, అశోక్, కిరణ్‌ను ఏసీపీ అభినందించారు.

రూ.2.08 లక్షలు స్వాధీనం

పరకాల, ఏప్రిల్ 21 : ధ్రువీకరణ పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.2.08లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రవిరాజు తెలిపారు. పట్టణంలోని ఎంఆర్ రెడ్డి కాలేజీ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో టాటా గూడ్స్ వాహనంలో రూ. 2.08లక్షలు ఉన్నట్లు గుర్తించారు. అందులో ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన రావుల అవినాశ్ వద్ద రూ.1.5లక్షలు, పెంటచిరంజీవి వద్ద రూ.58,700 స్వాధీనం చేసుకున్నారు. వాటికి సరైన పత్రాలు చూపించకోవడంతో నగదును ఏఆర్‌వోకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

మెట్టుగుట్ట వద్ద రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే నాగరాజు

మడికొండలో వైభవంగా రథోత్సవం

మడికొండ, ఏప్రిల్ 21: మడికొండ మెట్టుగుట్టపై శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం సీతారామచంద్రస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళహారతులు పట్టారు. కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఈవో శేషుభారతి, శివాలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు విష్ణువర్ధనాచార్యులు, అభిలాశ్ శర్మ, సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు రాజు, ఉమ, శ్రీనివాస్, దయాకర్, కేదారి, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో నల్లబెల్లం, పటిక పట్టివేత

నెక్కొండ, ఏప్రిల్ 21 : నెక్కొండ రైల్వేస్టేషన్ ఎదుట రూ. 31.500 విలువగల నల్లబెల్లం, పటికను పట్టుకున్నట్లు ఎస్సై మహేందర్ ఆదివారం తెలిపారు. మహబూబాద్ జిల్లా కేవ్లతండాకు చెందిన భూక్యా సోమ్లా మహారాష్ట్రలోని బల్లార్ష నుంచి నల్లబెల్లం, పటికను అక్రమంగా రవాణా చేస్తూ నెక్కొండ రైల్వేస్టేషన్ ఎదుట పట్టుబడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాజీపేట గంగపుత్ర సంఘం కార్యవర్గం ఎన్నిక

కాజీపేట, ఏప్రిల్ 21 : కాజీపేటలో తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర స్థానిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా పాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా దామెర వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా వెంపటి సురేశ్, సంయుక్త కార్యదర్శింగా పాక భాస్కర్, కోశాధికారిగా గుడిబోయిన రవీందర్, కార్యవర్గ సభ్యులుగా చాతి మహేందర్, నాగుల కృష్ణ, ప్రవీణ్‌కుమార్, శంకర్, సతీశ్, యాదగిరి స్వామి, అడ్వైజర్లుగా చందర్‌రావు, సంజీవ్ ఎన్నికయ్యారు.

రేపు ఉచిత 'రుమటాలజీ' వైద్యశిబిరం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 21: హనుమకొండ కాకాజీకాలనీలోని శ్రీఏషియన్ రుమటాలజీ సెంటర్‌లో డాక్టర్ వీ సునీల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత రుమటాలజీ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో రూ.2 వేల విలువైన బీఎండీ పరీక్షను ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. 99665 54455, 78935 88057 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

పైపులైన్ లీకేజీలను అరికట్టాలి

కాజీపేట, ఏప్రిల్ 21: కాజీపేటలోని వాటర్ ట్యాంక్ నుంచి సోమిడి వరకు తాగునీటి పైపులైన్ లీకైజీలను అరికట్టాలని పీఏసీఎస్ దర్గా సొసైటీ డైరెక్టర్ కే రాజ్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. పట్టణంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లీకైజీలతో నీరు వృథాగా పోతోందని ఆదివారం ఆయన నిరసన తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేకల శ్రావణ్‌కుమార్ యాదవ్, కుమ్మరి లక్ష్మణ్, తరుణ్, జ్ఞానేశ్వర్, రవి తదితులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 21 : హైదరాబాద్ మియాపూర్ డీపీఎస్ స్కూల్‌లో ఈనెల 25 నుంచి 27 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఆదివారం హనుమకొండ జిల్లా జూనియర్స్(అండర్-18 బాలబాలికల) బాస్కెట్‌బాల్ జట్టును సెయింట్ గ్యాబ్రియల్స్ హైస్కూల్‌లో ఎంపిక చేసినట్లు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపెల్లి రాజు, కార్యదర్శి డోలి సాంబయ్య తెలిపారు. అండర్-18 బాలుర విభాగంలో సుధాకర్, వరుణ్, విఘ్నేశ్, నితీశ్‌కుమార్, సాయికుమార్, సందిశ్రీ, సుభాష్, అభిరామ్, నూరేశ్, దేవీశ్రీ, శ్రీవైభవ్, వివేక్, స్టాండ్‌బైగా సాయిచరణ్, రణధీర్, మణిదీప్, స్నిహాల్ ఎంపికయ్యారు. అలాగే, బాలికల విభాగంలో మారి హాసిని, మీనాక్షి, యుక్తి, విర్దహా, వెల్లిక, షరోన్, శ్రీహరిణి, శ్రీజ, వర్షిక, శివాణి, నిత్య, చరిత, స్టాండ్‌బైగా ప్రవళిక, మేఘన, లాస్య, శివాణి ఎంపికయ్యారు. కార్యక్రమంలో పీఈటీ విజయ్‌కుమార్, కోచ్‌లు ఎండీ ఇర్ఫాన్, సునీలా, అసిస్టెంట్ కోచ్ యశ్వంత్, సీనియర్ క్రీడాకారులు సాగర్, వంశీ, దిలీప్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన బాస్కెట్‌బాల్ క్రీడాకారులతో అసోసియేషన్ సభ్యులు

ధాన్యం కొనుగోళ్లకు 207 కేంద్రాలు

188 కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభం ■ వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ) : యాసంగి ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో ఇప్పటివరకు 207 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో 188 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం 40 కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం సేకరించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 505 మంది రైతుల నుంచి 3131.580 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆమె వెల్లడించారు. ప్రస్తుతం అకాల వర్షాలు పడుతున్నందున అన్ని కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వందశాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు మండల ప్రత్యేకాధికారులను, తహసీల్దార్లను నియమిస్తూ ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి జాప్యం లేకుండా చేయాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. శనివారం కురిసిన వర్షంతో జిల్లాలో ఎక్కడా ఎక్కువగా ధాన్యం తడువలేదని, ఐననూ అదనపు కలెక్టర్ (రెవెన్యు), డీసీఎస్‌వో, డీఎంసీఎస్‌సీ, డీఆర్డీవో, డీఏవో, డీసీవో సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 7995050785ను సంప్రదించాలని రైతులకు తెలిపారు.

వరంగల్ కలెక్టరేట్‌లో నేటి ప్రజావాణి రద్దు

ఖిలావరంగల్, ఏప్రిల్ 21 : వరంగల్ కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని నేడు రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది పార్లమెంట్ ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున గ్రీవెన్స్ రద్దు చేస్తున్నట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మతతత్వ పార్టీ నుంచి దేశాన్ని కాపాడాలి

■ కేంద్రంలో మోదీని గద్దె దింపాలి ■ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 21 : బీజేపీ లాంటి మతతత్వ పార్టీ నుంచి దేశాన్ని కాపాడాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజ